## 2006లో.........

1. జనవరి 10,11,12 తేదీల్లో ప్రయోగాత్మకంగా తొలిసారిగా మానవవాద కుటుంబ సమ్మేళనం. హైదరాబాద్‌లో జరిగిన ఈ 'మేళా'లో 25 కుటుంబాలు హాజరు. తెలుగు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులతగారు ప్రారంభించారు. డా॥సురేష్, డా॥ఇన్నయ్య, ప్రొ॥ గోవర్ధన్, సురేంద్ర బాబు, మురహరిరావుగారలతో పాటు మావివే నాయకులు పలు కుటుంబ విషయాలపై చైతన్య పరిచారు. కుటుంబ సభ్యుల మధ్య సరదాగా ఆటల, పాటల సాంస్కృతిక అంశాల పోటీ ప్రదర్శనలు బహుమతి ప్రదానం.
2. జనవరి 22నలో రంగారెడ్డి జిల్లా ఘటకేసర్ మండలశాఖ ప్రారంభసభ.
3. 26-02-06న జమ్మికుంటలో జాతీయ సైన్సు దినోత్సవ సభ.
4. 12-04-06న ఆదిలాబాద్ జిల్లా చెన్నూర్ సమీపంలోని బట్టిగూడెంలో ఒక ఇంట్లో గుడ్లగూబ పవేశించిందని ఆ ఇంటి వారు భయపడి ఖాళీ చేసి వనవాసం పోతే, పేపర్లో ఆ వార్త చూసి, మా.వి.వే. కార్యకర్త అట్టెం బాణయ్య చొరవతో కార్యకర్తలు వెళ్ళి ఆ కుటుంబ సభ్యుల మూఢత్వాన్ని తొలగించి, తిరిగి ఇంటికి తీసుకువచ్చారు.
5. 24-04-06న నల్లగొండ జిల్లా భువనగిరిలో 'మానవ వికాస దినోత్సవ' సమావేశం.
6. 28-05-06న ఘటకేసర్ మండలశాఖ ఆధ్వర్యంలో 'మత ఛాందసత్వం - ప్రమాదాలు' అనే అంశంపై అధ్యయన తరగతి నిర్వహణ.
7. జూన్ 3,4 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తలకు అధ్యయన తరగతులు డా॥బ్రహ్మారెడ్డి, సురేంద్రబాబు, వి.సంధ్య, కె. అయ్యన్న గారలతో పాటు మా.వి.వే. రాష్ట్ర నాయకులు హాజరు.
8. 26-07-06న భువనగిరిలో గోరా వర్ధంతి సందర్భంగా 'సైన్సు-సమాజం' అనే అంశంపై బహిరంగ సభ. డి.హనుమంతరావు, విక్రమ్, కె.వి.ఆర్.ప్రసంగాలు, మాజిక్ ప్రదర్శన.
9. ఆగస్టులో 'వినాయకుని విగ్రహాలు పాలు తాగుడు' పుకారు రెండోసారి వచ్చినపుడు, ఆ ఘటనకు వెనుక వున్న సైన్సును వెల్లడిస్తూ మీడియా ముందు విక్రమ్ కార్యక్రమం.
10. ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ వరకు రంగారెడ్డి, మెదక్, నల్లగొండ, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, గుంటూరు, విశాఖపట్నం, మహబూబ్‌నగర్, హైదరాబాద్‌లలో గణితశాస్త్ర ప్రతిభా పరీక్షలు. 'బాల మేధావుల'ను పాఠశాలల్లో ఆ పరీక్షల ద్వారా గుర్తించి 'పౌర సన్మానం' చేయించడం. 2005 భౌతికశాస్త్ర పరీక్షల కంటే ఎక్కువగా మా.వి.వే.కు ప్రశంసలు. 2000మంది 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.
11. అక్టోబర్ 1, స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవ సందర్భంగా హైదరాబాద్‌లో మా.వి.వే. కార్యకర్తల రక్తదాన శిబిరం. రెడ్‌క్రాస్, ఇ.ఎస్.ఐ.ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.
12. నవంబర్ 12న సూర్యాపేటలో నల్లగొండ జిల్లా కార్యకర్తల సమావేశం. జిల్లా తాత్కాలిక కార్యవర్గం ఏర్పాటు.

## 2007లో....

1. జనవరి 10,11,12 తేదీల్లో రెండవ 'మానవవాదుల కుటుంబ మేళా' హైదరాబాద్‌లో జరిగింది. కేరళ యుక్తివాద సంఘం మిత్రులు, సుకుమారన్, అజయ్, డి.రామచంద్రన్‌లతో ప్రారంభం. ఐ.హెచ్.ఇ.యు. నుంచి విదేశీ అతిధులు జిమ్ హెరిక్, పిక్కా ఎల్లో, తిమో, రాయ్‌బ్రౌన్ మొదలగు వారితో పాటు జి.ఆర్.ఆర్.బాబు, డా॥ఎన్.ఇన్నయ్య, డా॥బ్రహ్మారెడ్డి, వి.సంధ్య, డా॥వి.ఆర్.శ్రీనివాసన్, ప్రొ॥వెంకట్, ప్రభాకర శాస్త్రి, టి.వి.రావు మొదలైన వక్తలు హాజరు. 12 జిల్లాల నుండి కుటుంబాలు హాజరు. సరదాగా క్రీడల్లో, సాంస్కృతిక అంశాల్లో పోటీలు. బహుమతి ప్రదానం.
2. ఫిబ్రవరి 17న కరీంనగర్ జిల్లా కమాన్‌పూర్‌లో మూఢనమ్మకాల నిర్మూలనకై గొప్ప బహిరంగసభ. రాష్ట్ర నాయకులతో పాటు, స్థానిక ప్రజా ప్రతినిధుల హాజరు.
3. మార్చి 17న అదే జిల్లా జూలపెల్లిలో మూఢనమ్మకాల నిర్మూలనపై పెద్ద బహిరంగసభ. ఎస్.వెంకటస్వామి, రాజనర్సు, ఎం.ఎన్.గుప్తా ముఖ్య వక్తలు.
4. ఏప్రిల్1, మెదక్ జిల్లా 'తునికి'గ్రామంలో వున్న డాక్టర్ రామనాయుడు గ్రామీణాభివృద్ధి సంస్థలోని 120 మంది యువతీయువకులకు శాస్త్రీయ దృక్పథంపై తరగతులు. మా.వి.వే. రాష్ట్రనాయకులు హాజరు.
5. అక్టోబర్ 13 తర్వాత నుండి డిసెంబర్ వరకు ఆదిలాబాద్, కరీంనగర్, నల్లగొండ, వరంగల్, హైదరాబాద్, రంగారెడ్డి, విశాఖపట్నం జిల్లాల్లో సభలు, నూతన కార్యవర్గాల ఏర్పాటు.

# ఐక్యమిత్రమండలితో భాగస్వామ్య సంస్థగా మా.వి.వే పాల్గొన్న కార్యక్రమాలు

## 2005లో........

1. ఫిబ్రవరి 20న – విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాల్లో జరిగిన సమావేశంలో మా.వి.వే. పాల్గొంది.
2. జూన్19న హైదరాబాద్‌లో జరిగిన వాస్తు నిజనిర్ధారణ ఐక్యవేదిక ప్రథమ మహాసభ.
3. నవంబర్ 20న హైదరాబాద్‌లో జరిగిన వా.ని.ని.ఐ.వే. రెండో ప్రాంతీయ సదస్సుకు హాజరు.

## 2006లో.......

1. జనవరి 29న ఐక్యమిత్రమండలి దోరకుంటలో నిర్వహించిన సమావేశం. 'ప్రజారాజ్యం' ప్రచారానికి నిర్ణయం.
2. మార్చి 1, 'ప్రజారాజ్యం' శిక్షణకై ఐక్యమిత్రమండలి పిలుపు. మార్చి 4,5 తేదీల్లో మంచిర్యాల శిక్షణా శిబిరాలను, ఏప్రిల్ 1,2లో కూకట్‌పల్లి శిబిరాలను మా.వి.వే. ప్రతినిధిగా డి.హనుమంతరావు హాజరయ్యారు.
3. ఏప్రిల్ 30న దోరకుంటలో ఐక్యమిత్రమండలి సమావేశం. భవిష్యత్ కార్యక్రమాల పై చర్చ – మా.వి.వే. తరపున డి.హెచ్.హాజరు.
4. మే 1న కోదాడలో బాలబాలికలకు శిక్షణాశిబిరం. రాత్రికి సారా వ్యతిరేక బహిరంగ సభ. మా.వి.వే. ప్రతినిధిగా బి.సాంబశివరావు హాజరు.
5. జూన్ 18న విశాఖపట్నంలో వాస్తు నిజనిర్ధారణ ఐక్యవేదిక రెండో వార్షిక సభలు – మా.వి.వే. సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## 2007లో........

1. ఆగస్టు 26న హైదరాబాద్‌లో జరిగిన బాంబు పేలుళ్ళకు నిరసన వ్యక్తం చేస్తూ ప్రెస్‌మీట్
2. ఆగస్టు 11న కర్నూలులో వాస్తుపై అధ్యయన తరగతులు, రాత్రికి కలెక్టర్ కార్యాలయ ఆవరణలో బహిరంగ సభ.